



కరపత్రం

SINCE 2014

సోమవారం జనవరి 6 2025 సంపుటి :0 సంచిక : 86 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు: 4

# ఏడాదిలో 55,143 ఉద్యోగాలు..

# ఇది దేశంలోనే రికార్డు




సివిల్స్ మెయిన్స్ ఉత్తీర్ణత సాధించి.. ఇంటర్వ్యూకు ఎంపికైన 20 మంది అభ్యర్థులకు ఆర్థిక సాయం అందించారు. ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ నుంచి సివిల్స్ అభ్యర్థులకు సాయం చేస్తున్నట్లు తెలిపారు. బిహార్‌ను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణలో ప్రోత్సాహకాలు ఇస్తున్నట్లు చెప్పారు. దీన్ని ఆర్థిక సాయంగా కాకుండా ప్రోత్సాహకంగా భావించాలన్నారు. వీరంతా సివిల్స్‌లో విజయం సాధించి తెలంగాణకే రావాలని ఆకాంక్షించారు. “తెలంగాణ అధికారులు కేంద్రంలో ఉన్నా రాష్ట్రం కోసం కృషి చేయాలి. మా ప్రభుత్వం వచ్చాక ఏడాదిలో 55,143 ఉద్యోగాలు ఇచ్చాం. ఇది దేశంలోనే రికార్డు. పదేళ్లలో పేరుకుపోయిన ఖాళీలను భర్తీ చేస్తూ ఇప్పుడు ఉద్యోగాలు ఇస్తున్నాం. దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలబడింది. గతంలో ఎన్నడూ 563 గ్రూప్ 1 ఉద్యోగాలు ఇవ్వలేదు. 14 ఏళ్లుగా వీటి నియామకాలు చేపట్టలేదు. ఇన్ని ఉద్యోగాలు ఇవ్వడం ఇష్టం లేక అడ్డుకునే కుట్ర చేశారు. గ్రూప్ 1పై కుట్రలన్నీ ఛేదించి పరీక్షలు నిర్వహించాం. ఈ విషయంలో కోర్టులు ప్రభుత్వానికి అండగా నిలిచాయి. మార్చి 31 లోపు ఈ నియామకాలు పూర్తి చేస్తాం.” అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

» **వెనుకబడిన రాష్ట్రమైన బిహార్ నుంచి అత్యధికంగా ఐఏఎస్‌లు వస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.**

» **అక్కడ ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్లే ఎక్కువ మంది ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు వస్తున్నారని పేర్కొన్నారు.**

» **ప్రజాభవన్‌లో నిర్వహించిన ‘రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం’ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.**

## మేడ్చల్‌లో ఘోర ప్రమాదం.. లారీ ఢీకొని ముగ్గురి మృతి




మేడ్చల్: మేడ్చల్ చెక్‌పోస్టు వద్ద ఆదివారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంగా దూసుకొచ్చిన లారీ ముగ్గురిని బలిగొంది. ద్విచక్రవాహనంపై ఓ వ్యక్తి తన భార్య, కుమార్తెను తీసుకెళ్తుండగా.. అదుపు తప్పిన లారీ వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో ముగ్గురూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఘటన తర్వాత లారీ డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు మృతుల వివరాలు సేకరిస్తున్నారు.

## నా ఉన్నతికి తెలుగు వెలుగే కారణం



హైదరాబాద్: తెలుగు భాషకు మనమంతా వారసులమని.. దానిని భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మనపైనే ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. మన మాతృభాషను మనం ప్రేమించకపోతే ఇంకెవరు ప్రేమిస్తారని ఆయన ప్రశ్నించారు.

2లో

## ఇంకా ఎన్నాళ్లు తప్పించుకుంటారు..

కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ఫైర్ హన్మకొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఇంకా ఎన్నాళ్లు తప్పించుకుంటారు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ఫైర్

**విద్యార్థుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మొటిక్ ఛార్జీలను పెంచిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.**

2లో

## రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ సీఎం భట్టి

## సీఎంఆర్ కళాశాల ఘటన.. ఇద్దరి అరెస్టు





మేడ్చల్: వసతిగృహ స్నానాల గది వెంటిలేటర్ నుంచి తమను వీడియో తీశారంటూ మేడ్చల్ జిల్లా కండ్లకోయ సీఎంఆర్ కళాశాల ఐటీ క్యాంపస్ విద్యార్థినులు ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు U/s 77, 125, 49, 239 బీఎన్ఎస్,

## : సంక్రాంతి రద్దీ.. మరో 52 అదనపు రైళ్లను ప్రకటించిన దక్షిణ మధ్య రైల్వే



హైదరాబాద్: సంక్రాంతి రద్దీ సందర్భంగా మరో 52 అదనపు రైళ్లు నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. నగరంలోని సికింద్రాబాద్, కాచిగూడ, చర్లపల్లి రైల్వేస్టేషన్ల నుంచి కాకినాడ, నర్సాపూర్, తిరుపతి, శ్రీకాకుళం ప్రాంతాలకు ఈ రైళ్లు నడపనున్నట్లు తెలిపింది. ఆయా ప్రాంతాలకు ఈనెల 6 నుంచి 18వ తేదీ వరకు ఇవి అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే ఓ ప్రకటన విడుదల చేసింది.

## తెలంగాణ రైతాంగాన్ని కాంగ్రెస్ నిలువునా మోసం చేసింది: కేటీఆర్



»కాంగ్రెస్ తెలంగాణ రైతులను నిలువునా మోసం చేసిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు.

» రైతాంగం ఆ పార్టీని ఎప్పటికీ క్షమించదన్నారు.

»ఓట్ల కోసం కాంగ్రెస్ తప్పుడు హామీలిచ్చిందని మండిపడ్డారు.

»మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధువుగా.. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి రాబందుగా చరిత్రలో మిగిలిపోతారని అన్నారు.

»హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.

“ఆనాడు రైతుబంధు కింద రూ.10వేలు ఇస్తే బిచ్చం అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది ఏంటి? తెలంగాణ ప్రజలకు కష్టం వస్తే.. వెంటనే వస్తానని రాహుల్‌గాంధీ అన్నారు. ఇప్పుడు తెలంగాణ ప్రజలు కష్టాల్లో ఉన్నారు.. రాహుల్ ఎక్కడున్నారు? దేశంలోనే ధనిక రాష్ట్రం తెలంగాణ అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ అన్నారు. అధికారంలోకి రాగానే రాష్ట్రం అప్పులపాలైందని ప్రచారం చేస్తున్నారు.

2లో

# ఆరోపణలు కాదు ఆధారాలు చూపించండి.. కేంద్రమంత్రికి సిద్ధరామయ్య సవాల్

కేంద్రమంత్రి హెచ్‌డీ కుమారస్వామి పై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య విరుచుకుపడ్డారు. తమ ప్రభుత్వంలోని మంత్రులు అవినీతికి పాల్పడుతున్నారని కుమారస్వామి అసత్య ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఆయన చేస్తున్న ఆరోపణలు నిజమైతే తగిన ఆధారాలు చూపించాలని సవాల్ విసిరారు. తగిన రుజువులు లేకుండా తమపై అసంబద్ధమైన ఆరోపణలు చేస్తుంటే చూస్తూ ఊరుకోమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

"మా మంత్రులు 60 శాతం కమీషన్



తీసుకొని..అవినీతికి పాల్పడుతున్నారని కుమారస్వామి ఆరోపిస్తున్నారు. కేవలం ఆరోపణలు చేయడమే ప్రతిపక్షాల పని కాదు. వాటిని ఆయన నిరూపించే వరకు వదిలిపెట్టము" అని ముఖ్యమంత్రి అన్నారు. బస్సు ఛార్జీల పెంపుపై సీఎం మాట్లాడుతూ ఉద్యోగుల జీతాలు, డీజిల్ ధరల పెరుగుదల, కొత్త బస్సుల కొనుగోలు వ్యయం, ద్రవ్యోల్బణం వంటి వాటిని పరిగణనలోకి తీసుకొని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. భాజపా అధికారంలో ఉన్నప్పుడు, కుమారస్వామి సీఎంగా ఉన్నప్పుడు రాష్ట్రంలో బస్సు ఛార్జీలు పెంచలేదా అని ప్రశ్నించారు.

ఇటీవల మైసూరులో జరిగిన ఓ కార్యక్రమంలో కేంద్రమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలోని కొందరు మంత్రులు కాంట్రాక్టర్ల వద్ద కమిషన్‌లు తీసుకుంటూ దోపిడీలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పీడబ్ల్యూడీ, నీటిపారుదల శాఖల్లో దోపిడి మరింత హద్దులు దాటుతోందని అన్నారు. పని కావాలంటే ప్రతి ప్రభుత్వ శాఖలో కొంత మొత్తంలో ఫిక్స్‌డ్ అమౌంట్ చెల్లించాల్సి ఉందని..అందువల్లే కాంట్రాక్టర్లు, చిన్న స్థాయి ప్రభుత్వ ఉద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దీనిపై ముఖ్యమంత్రి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## కమ్మటి పిజ్జాలో కత్తి ముక్క.. షాకైన కస్టమర్!



డోమినోస్ నుంచి పిజ్జా ఆర్డర్ చేసిన ఓ కస్టమర్‌కు షాకింగ్ అనుభవం ఎదురైంది. పిజ్జా తింటుండగా అందులో కత్తి ముక్క రావడంతో కంగుతిన్నాడు.

ఇంటర్నెట్ డెస్క్: హోటల్ నుంచి పిజ్జా ఆర్డర్ చేసిన ఓ వ్యక్తికి భయానక అనుభవం ఎదురైంది. అందులో ఏకంగా కత్తి ముక్క రావడంతో కంగుతిన్నాడు. ఈ ఘటన మహారాష్ట్రలో చోటు చేసుకొంది.

పుణెకి చెందిన డోమినోస్ నుంచి అరుణ్ అనే వ్యక్తి పిజ్జా ఆర్డర్ చేశాడు. దాన్ని తింటుండగా.. తనకు ఏదో గుచ్చుకున్నట్లుగా అనిపించింది. వెంటనే దాన్ని నోటి నుంచి బయటకు తీసి పరిశీలించగా.. అది కత్తి ముక్కగా తేలింది. అనంతరం తాను పిజ్జా ఆర్డర్ చేసిన అవుట్‌లెట్‌కు ఫోన్ చేసి విషయం తెలియజేశాడు.

కక్ష్యలో మొలకెత్తిన అలసంద విత్తనాలు

అయితే.. తొలుత దీనిని తోసిపుచ్చిన షాపు మేనేజర్ ఆ తర్వాత కస్టమర్ ఇంటికి వచ్చి పరిశీలించాడు. ఆధారాలు చూపడంతో తప్పును అంగీకరించి క్షమాపణలు కోరాడు. దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్‌గా మారాయి. "రూ.596తో పిజ్జా ఆర్డర్ చేశా. దాన్ని తింటుండగా మధ్యలో నాకు పదునైన వస్తువు తగిలినట్లు అనిపించింది. పిజ్జాలో కత్తి ముక్క రావడం చూసి షాకయ్యా. డోమినోస్ నుంచి ఇలాంటి సేవలు బాధాకరం. ఇది నిర్లక్ష్యం మాత్రమే కాదు. ప్రాణాలకే ప్రమాదకరం. మీరు ఆహారాన్ని ఆర్డర్ చేసిన తర్వాత జాగ్రత్త వహించండి" అని అరుణ్ పేర్కొన్నాడు.

# వారితో రెండు సార్లు పొత్తు పెట్టుకొని తప్పు చేశా: సీఎం నీతీశ్

ఇంటర్నెట్ డెస్క్: ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తనకు ఇచ్చిన ఆఫర్‌పై బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ స్పందించారు. తాను తిరిగి వెనక్కి వెళ్లే ప్రసక్తే లేదంటూ స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

"మా కంటే ముందు అధికారంలో ఉన్న వారు ఎలాంటి అభివృద్ధి చేశారు..? అప్పుడు స్త్రీల పరిస్థితి ఎలా ఉండేది..? సూర్యాస్తమయం తర్వాత ఇళ్ల నుంచి బయటికి వచ్చేందుకు ప్రజలు భయపడేవారు. నేను పొరపాటున అలాంటి వారితో రెండు సార్లు పొత్తు పెట్టుకున్నాను. తప్పు చేశా" అని నీతీశ్ వ్యాఖ్యానించారు. కాగా.. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా జాతీయ స్థాయిలో 'ఇండియా' కూటమి ఏర్పాటులో నీతీశ్ కుమార్ కీలక పాత్ర వహించారు.

ఆరోపణలు కాదు ఆధారాలు చూపించండి.. కేంద్రమంత్రికి సిద్ధరామయ్య సవాల్

అయితే.. కూటమి నేతృత్వం విషయంలో అసంతృప్తికి గురైన ఆయన తిరిగి ఎన్డీయే గూటికి చేరిన సంగతి తెలిసిందే. అలా గతేడాది తొమ్మిదోసారి సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. త్వరలో రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే



తరఫున నీతీశ్ కుమార్ కీలకంగా వ్యవహరించనున్నారు. ఈ క్రమంలోనే లాలూ ప్రసాద్ యాదవ్ ఓ ఇంటర్వ్యూలో సీఎంను మళ్లీ తమతో కలుపుకోవడం గురించి మాట్లాడారు. ఆయన కోసం తమ తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని.. అలాగే నీతీశ్ కూడా వారి గేట్లను తెరవాలని అన్నారు. అప్పుడే రెండు వైపుల రాకపోకలు సులభంగా మారతాయన్నారు. దీనిపై తాజాగా స్పందించిన నీతీశ్ కుమార్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## పూరీ జగన్నాథుడి ఆలయంపై డ్రోన్ చక్కర్లు.. భద్రతపై ఆందోళనలు

పూరీ జగన్నాథుని ఆలయంపై డ్రోన్ చక్కర్లు కొట్టడంతో భద్రతాపరమైన ఆందోళనలు రేకెత్తాయి. ఈ ఘటనపై దర్యాప్తునకు ప్రత్యేక పోలీసుల బృందాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

పూరీ: ఒడిశాలోని విశ్వ ప్రసిద్ధ శ్రీక్షేత్రమైన పూరీ జగన్నాథుడి ఆలయంపై డ్రోన్ కనిపించడం కలకలం సృష్టిస్తోంది. ఆదివారం తెల్లవారుజామున ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి.

పూరీ జగన్నాథుడి ఆలయం సహా చుట్టు పక్కల ప్రాంతం 'నో ఫ్లై జోన్'లో ఉంది. అయితే.. తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో ఆలయంపై ఒక డ్రోన్ అనుమానాస్పద రీతిలో కనిపించింది. అరగంట పాటు అది గుడిపై చక్కర్లు కొట్టింది. దీంతో భద్రతాపరమైన ఆందోళనలు రేకెత్తుతున్నాయి. అయితే.. ఆ డ్రోన్ ఎక్కడి నుంచి వచ్చిందో తెలియాల్సి ఉంది. ఈ వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అందుకోసం బృందాలను ఏర్పాటు చేశారు.

గుజరాత్‌లో కూలిన హెలికాప్టర్..!

"ఆలయంపై డ్రోన్ ఎగరడం చట్ట విరుద్ధం. భద్రతా పరమైన



నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆలయం చుట్టు ఉన్న నాలుగు వాచ్‌టవర్ల వద్ద 24 గంటలూ పోలీసు సిబ్బందిని మోహరించేందుకు ప్రభుత్వం యోచిస్తోంది" అని రాష్ట్ర మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ పేర్కొన్నారు. ఆలయంపై డ్రోన్ ఎగరవేసింది బహుశా సోషల్ మీడియా వ్లాగర్ కావొచ్చని.. అయినప్పటికీ దీని వెనక ఉన్న ఉద్దేశాన్ని తోసిపుచ్చలేమని మంత్రి అన్నారు. నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు.

# ఆప్ పాలనలో దిల్లీ అభివృద్ధి పట్టాలు తప్పింది: ప్రధాని మోదీ

దిల్లీ: ఆమ్‌ఆద్మీ ప్రభుత్వంతో దిల్లీ ప్రజలు విసిగిపోయారని ప్రధాని నరేంద్ర మోదీ (%ూవీ చీఞతీవఅనతీఞ వీశీుఱ%) విమర్శించారు. ప్రస్తుతం వారు దేశ రాజధానిని అభివృద్ధి బాటలో నడిపే ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. గత పదేళ్ల ఆప్ ప్రభుత్వ పాలనలో దిల్లీ అభివృద్ధి పట్టాలు తప్పిందని మండిపడ్డారు. కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ ప్రజావ్యతిరేక పార్టీ అని దుయ్యబట్టారు. ప్రపంచంలోనే అత్యుత్తమ రాజధాని నగరంగా దిల్లీని అభివృద్ధి చేయడం భాజపాకు మాత్రమే సాధ్యమని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమకు అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు.

దేశరాజధానిలో భాజపా త్వరలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. దిల్లీ ప్రజలకు వచ్చిన ఆపదను దూరం చేయడానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. కొవిడ్ సమయంలో ప్రజలంతా సరైన వైద్య సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతుంటే కేజ్రీవాల్ మాత్రం అద్దాల మేడ నిర్మించుకోవడంలో బిజీగా ఉన్నారని మండిపడ్డారు.

నమో భారత్ కారిడార్ ప్రారంభం..

ప్రధాని నరేంద్ర మోదీ దిల్లీ–ఘజియాబాద్–మేరఠ్ నమో భారత్ కారిడార్ ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్‌లోని సాహిబాబాద్, దిల్లీలోని న్యూ అశోక్ నగర్ మధ్య నమో భారత్ ఆర్‌ఆర్‌టీఎస్ కారిడార్‌లో 13 కిలోమీటర్ల అదనపు సెక్షన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన



విద్యార్థులతో కలిసి సాహిబాబాద్ నుంచి న్యూ అశోక్ నగర్ వరకు ప్రయాణించారు. ఈమార్గంలో కొత్తగా ప్రారంభించిన రైలు 13 కి.మీ విభాగంలో 6కి.మీ మేర భూగర్భంలో నడవనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. నమో భారత్ రైళ్లు భూగర్భ విభాగంలో నడపడం ఇదే తొలిసారని తెలిపారు.

మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యే దృష్టి..

దిల్లీ భాజపా అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా మాట్లాడుతూ.. దిల్లీ అభివృద్ధి ప్రాజెక్టుల కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 12,200 కోట్లు కేటాయించిందని అన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. రిథాలా–కుండ్లి మెట్రో పొడిగింపు, జనక్‌పురి–కృష్ణా పార్క్ మెట్రో లైన్, ర్యాపిడ్ రైల్ కారిడార్ వంటి ప్రాజెక్టులను ఆయన ప్రస్తావించారు. దిల్లీని ఎవరైనా అభివృద్ధి చేస్తే అది ప్రధాని మోదీ మాత్రమే అని అన్నారు.

# నా ఉన్నతికి తెలుగు వెలుగే కారణం

మొదటిపేజీ తరువాయి

మాతృభాషలో మాట్లాడడం అందరికీ అలవాటుగా మారాలన్నారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ తెలుగు సమాఖ్య మహాసభలకు ఆయన హాజరై మాట్లాడారు. తన ఉన్నతికి తెలుగు వెలుగే కారణమన్నారు. దేశంలో గొప్ప పదవుల్లో ఉన్నవారంతా మాతృభాషలో చదువుకున్నవారేనని చెప్పారు.

"ఎన్టీఆర్ సీఎంగా ఉన్న సమయంలో ఈ సభలను అమెరికాలో ప్రారంభించారు. ఆనాటి సమావేశంలో నేను కూడా పాల్గొన్నాను. దేశ విదేశాల్లో తెలుగువారిని ఒకే వేదికపై తీసుకురావడం హర్షణీయం. కళారూపాలు సామాజిక పునాదులుగా నిలుస్తాయి. కళలు ప్రజలను కార్యోన్ముఖులను చేస్తాయి. వాటిని ముందు తరాలకు అందజేయాల్సిన బాధ్యత మనదే. ప్రతి భాషకు ఓ ప్రత్యేకత ఉంది. తెలుగు మరింత విలక్షణమైంది. అలంకారాలు తెలుగు భాషకు ఎంతో అందాన్ని తెచ్చాయి. జీవిత అర్థాన్ని తెలిపే ఎన్నో సామెతలు తెలుగులో ఉన్నాయి. మాతృభాష.. మన సంస్కృతిని తనలో ఇముడ్చుకుంది. 2012లో ప్రపంచంలో రెండో ఉత్తమ లిపిగా తెలుగు నిలిచింది. మనదేశంలో 450 భాషలు ఉన్నాయి. ఇంగ్లీష్‌పై వ్యామోహంతో కొన్ని భాషలు అంతరించిపోతున్నాయి. భాష ఆగిపోతే.. శ్వాస ఆగిపోయినట్లే. మాతృభాష మర్చిపోతే.. మాతృబంధం విడిచిపోయినట్టే. మన వేషభాషల పట్ల మనకు ఆత్మవిశ్వాసం ఉండాలి. ప్రాథమిక విద్యను తెలుగు భాషలో అందించాలి" అని వెంకయ్యనాయుడు అన్నారు.

## తెలంగాణ రైతాంగాన్ని కాంగ్రెస్ నిలువునా మోసం చేసింది: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

బాగోలేనిది రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కాదు.. మీ మానసిక పరిస్థితి. సరిదిద్దాల్సిన స్థానంలో కూర్చొని రాష్ట్రం గురించి తక్కువగా మాట్లాడతారా? వందరోజుల్లో గ్యారెంటీలు అమలు చేస్తామని మోసం చేశారు.

రైతు భరోసా కింద రైతులకు, కౌలు రైతులకు ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని సీఎం చెప్పారు. 'ఇది నామాట కాదు.. సోనియాగాంధీ మాట' అని అనాడు చెప్పారు. రైతు భరోసా గురించి రేవంత్‌రెడ్డి చెప్తే నమ్మడం లేదని.. వరంగల్ డిక్లరేషన్ పేరుతో రాహుల్ గాంధీతో చెప్పించారు. ఇది డిక్లరేషన్ కాదు.. రైతులకు ఇచ్చిన గ్యారెంటీ అని రైతు భరోసా గురించి ఆనాడు రాహుల్ చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నాశనం చేసింది రేవంత్‌రెడ్డి. హైడ్రా, మూసీ పేరుతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దెబ్బతీశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదు అంటే పెట్టుబడులు పెట్టడానికి, అప్పులు ఇవ్వడానికి ఎవరు ముందుకొస్తారు?" అని కేటీఆర్ ప్రశ్నించారు. రైతాంగానికి సంఘీభావంగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని భారాస శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

## సీఎంఆర్ కళాశాల ఘటన.. ఇద్దరి అరెస్టు

మొదటిపేజీ తరువాయి

సెక్షన్ 11, 12, 16, 17 పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసి.. కాలేజీ ఛైర్మన్ చామకూర గోపాల్‌రెడ్డితో పాటు ఏడుగురిని నిందితులుగా చేర్చారు. ఏ1 నంద కిషోర్ కుమార్, ఏ2 గోవింద్ కుమార్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు తెలిపారు. ఏ3గా ధనలక్ష్మి, ఏ4గా అల్లం ప్రీతిరెడ్డి, ఏ5గా ప్రిన్సిపల్ అనంత నారాయణ, ఏ6గా కాలేజి డైరెక్టర్ మద్దిరెడ్డి జగన్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్టు పేర్కొన్నారు.

## ఇంకా ఎన్నాళ్లు తప్పించుకుంటారు..

మొదటిపేజీ తరువాయి

రైతు భరోసా కింద ఎకరాకు రూ. 7,500 ఇస్తామని చెప్పి మాట తప్పిన మీ తీరును చూసి యావత్ తెలంగాణ రైతాంగం చీదరించుకుంటున్నదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు విమర్శించారు. ఎక్కడ రైతులు తిరగబడతారో అని.. మంత్రుల పర్యటనల్లో భారీగా పోలీసులను మోహరించి ఎన్నాళ్ళు తప్పించుకుంటారని ప్రశ్నించారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసేదాకా మిమ్మల్ని ఎండగడుతూనే ఉంటామని.. ఎక్కడికక్కడ నిలదీస్తూనే ఉంటామని హెచ్చరించారు. పెద్ది సుదర్శన్ రెడ్డితో పాటు ఇతర బీఆర్‌ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ సీఎం భట్టి

మొదటిపేజీ తరువాయి

యాదాద్రి భువనగిరి : ఆదివారం మధ్యాహ్నం ఆయన హైదరాబాద్ నుంచి వరంగల్ వెళుతూ మార్గమధ్యంలో బీబీనగర్‌లోని ఎస్సీ, బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలనుఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న మెనూ, కాస్మోటిక్ ఛార్జీల వివరాలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి ఆయన మధ్యాహ్న భోజనం చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ..సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందితేనే వారు శారీరకంగా, మానసికంగా బలంగా ఎదుగుతారన్నారు. ఎదిగే సమయంలో కావాల్సిన పోషకాలు అందిస్తేనే మెదడు చురుకుగా పనిచేసి టీచర్లు బోధించే పాఠాలను పూర్తిస్థాయిలో అర్థం చేసుకుంటారని వివరించారు. క్యాబినెట్ సహచరులు మొదలు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు తరచూ రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలను సందర్శించి అందుతున్న సౌకర్యాలపై నిరంతరం

# మండల విద్యాధికారి ఛాయాదేవి సేవలు ఆదర్శనీయం



– సాయి మణికంఠ మోడ్రన్ పాఠశాల కరస్పాండెంట్ జైన సురేష్ –రమాదేవి

**కరపత్రం : ధర్మారం జనవరి05:**
ధర్మారం మండల విద్యాధికారి పినమల్ల ఛాయాదేవి సేవలు ఆదర్శనీయమని సాయి మణికంఠ మోడ్రన్ పాఠశాల కరస్పాండెంట్ జైన సురేష్,ఎండి రమాదేవి అన్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి ఛాయాదేవి ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఇఓ ఛాయాదేవి ని సాయి మణికంఠ పాఠశాల ఆధ్వర్యంలో కరస్పాండెంట్ జైన సురేష్,ఎండి రమాదేవి పుష్పగుచ్ఛం అందిచి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ : గత ఎనిమిదేళ్లుగా మండల విద్యాధికారిగా పనిచేసి ఎనలేని సేవలు అందించారని అన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం ఎంతగానో శ్రమించి విద్యార్థుల జీవితాల్లో చెరగని ముద్ర వేసరన్నారు.

# నడిరోడ్డులో ప్రాణాపాయం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం...

**కరపత్రం: గన్నేరువరం జనవరి05**



గన్నేరువరం మండలంలోని జంగాపల్లి ఎస్సీ కాలనీలో నడి రోడ్లపైన, డ్రైనేజీ కాలువలలో విద్యుత్ అధికారులు ఇష్ట రాజ్యాంగ. విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. దీంతో ఎప్పుడు ప్రమాదాలు జరుగుతాయెనని స్థానికులు వాహనాదారులు ఆందోళన చెందుతున్నారు. కొన్ని నెలలుగా ఇదే సమస్య అయినా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వీడట్లేదు. చూద్దాం చేద్దాం అని ఏవేవో కారణాలు చెప్పి తప్పించుకుంటున్నారు. తప్ప సమస్య పరిష్కారానికి ఏ మాత్రం విద్యుత్ అధికారులు చొరవ చూపట్లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోజు అదే రోడ్లో మండల అధికారులు కూడా తిరుగుతుంటారు. చూస్తుంటారు. తమకేమీ పట్టనట్లు వెళ్తుంటారు. రాత్రివేళల్లోఈ రోడ్డు గుంట వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తుంది. వాహనదారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు చర్యలు చేపట్టి రోడ్డుపై, డ్రైనేజీ కాలువలలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని స్థానికులు వాహనాదారులు కోరుతున్నారు.

# మాంజా నిషేధంపై ఆకస్మిక తనిఖీలు చేసిన జీడీకే వన్ టౌన్ అదనపు సీఐ కేంద్రే రవీందర్....



**కరపత్రం రామగుండం జనవరి, 05:**

గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాబోయే సంక్రాంతికి గాలిపటాలు ఎగిరేయడం కోసం ఉపయోగించే చైనా మంజాను వాడరాదని గతంలోనే తెలియజేసిన సందర్భంలో లక్ష్మీ నగర్ కళ్యాణ్ నగర్ మార్కండేయ కాలనీ మరికొన్ని ప్రాంతాలలో సంబంధిత షాపులలో మాంజా గురించి చెక్ చేయడం జరిగింది. మాంజాను అమ్మిన స్టాక్ ఉన్నట్లయినా మంజా ధారం కట్టి గాలిపటాలని ఎగరవేసిన చట్ట ప్రకారం వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మాంజా వలన గాలిపటం ఎగరవేస్తున్నప్పుడు ఆ మాంజా కలిగిన దారము ఎవరికైనా తగిలినా ప్రాణాలు పోయే ప్రమాదం జరుగును కావున ఎవరు కూడా మాంజా దారం ను ఉపయోగించరాదని అకస్మాత్తుగా తనిఖీలు చేయడం జరుగుతున్నది. షాపులో యజమానులు కానీ ఔత్సాయకులు గాని గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

# సెల్ పాయింట్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం.

**కరపత్రం ప్రతినిధి,మెట్ పల్లి, జనవరి 5.**



జగిత్యాల జిల్లామెట్పల్లి సెల్ పాయింట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గత మూడు సంవత్సరాలుగా పదవి చేపట్టిన అధ్యక్షులు భారత రాకేష్ ,బాల్క రాకేష్ వారి కార్యవర్గాన్ని మరొక సంవత్సరం పాటు పొడిగించాలని చెప్పి కార్యవర్గం తీర్మానించడం జరిగింది . అధ్యక్షులుగా బాల్క రాకేష్ ,ఉపాధ్యక్షులుగా మాధవ్, వసీం ,కార్యదర్శిగా ఎల్లే శివ, కోశాధికారిగా సంతోష్ ,సహాయ కార్యదర్శిగా అజీమ్, గౌరవాధ్యక్షులుగా సంకు ఆనంద్ ,అయితే శ్రీకాంత్ ఎన్నుకున్నారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు మహేష్ ,జగదీష్, కోట కిరణ్ ,అఖిల్ ,రాకేష్, మధు, రామకృష్ణ, సునీల్, కోట వాసు, మణిదీప్, తదితరులు పాల్గొన్నారు. నూతనంగా చేరే సెల్ పాయింట్ అసోసియేషన్ సభ్యులు

# రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా కమిషనరేట్ లో 5కే రన్

**– రోడ్డు భద్రతా నిబంధనలు అందరు తప్పనిసరిగా పాటించాలి**
**– రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్**

**కరపత్రం రామగుండం జనవరి, 05:**




ప్రమాద రహిత కమిషనరేట్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి అని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ పిలుపునిచ్చారు.
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో 5కే రన్ చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి సిపి అనంతరం శాంతి కపోతాలను ఎగరవేసి 5కే రన్ ను జెండా ఊపి ప్రారంభించి పోలీస్ అధికారులు, సిబ్బంది తో కలిసి కమిషనరేట్ కార్యాలయం నుండి మున్సిపల్ కార్యాలయం మీదుగా గాంధీ చౌరస్తా వరకు పెద్దఎత్తున 200మంది పోలీస్ అధికారులు, సిబ్బంది తో నిర్వహించిన 5కె రన్ లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ..వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే కుటుంబానికి ఆసరాగా ఉంటారని, వారి జీవితాలకు భరోసా ఉంటుందని సీపీ తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వాహనదారులు మాత్రమే వాహనాలు నడపాలన్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, ఎక్కువ శాతం మంది హెల్మెట్ ధరించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారన్నారు. కార్లు నడిపే వారు విధిగా సీటు బెల్టు పెట్టుకోవాలని, వాహనాలు నడిపే సమయంలో వాహనాలకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలనీ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని యువత తాత్కాలిక ఆనందం కోసం ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవ్, చేస్తూ విలువైన ప్రాణాలు విడిస్తున్నారు, ప్రమాదాలకు గురై తల్లితండ్రులకు మనో వేదనను మిగిలిస్తున్నారు. తోటి వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రతి సంవత్సరం అవగాహన చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నప్పటికీ తగ్గడం లేదని ప్రజలు చైతన్యవంతులై ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు వారికి సహకరించాలన్నారు గత ఏడాది కాలంలో రామగుండం కమిషనరేట్ ట్రాఫిక్ పోలీస్ వారు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులకు 13 కోట్ల రూపాయల జరిమానాలు విధించడం జరిగింది అని సిపి తెలిపారు. 5%ఖ% రన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందిని సిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, ఏ ఆర్ ఏ సి పి లు ప్రతాప్, సుందర్రావు , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు అనిల్ కుమార్, సత్యనారాయణ, లు కమీషనర్ పరిధిలోని సిఐలు ఇన్స్పెక్టర్లు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సాధికారత కి కృషి చేసిన మహనీయులు

**– శికారి గోపికృష్ణ రాష్ట్ర కార్యదర్శి బీ సి యువజన సంఘం**

**కరపత్రం న్యూస్ కోరుట్ల::**



నేడు శుక్రవారం రోజున స్థానిక పట్టణములోని రామకృష్ణ డిగ్రీ పి జీ కళాశాలలో వీరనారి మహాత్మా సావిత్రీ బాయి పూలే 194 వ జయంతి తెలంగాణ రాష్ట్ర బి.సి.యువజన సంఘ ము అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భం గా బి సి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శికారి గోపి కృష్ణ మాట్లాడుతూ .... గొప్ప మానవతా మూర్తి ,సంఘ సంస్కర్త సావిత్రీ భాయ్ పూలే వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బడుగు బలహీన వర్గాల ఉన్నతికి,విద్యార్థుల విద్యా భ్యాసం కోసం అలు పెరుగని కృషి చేసిన యోధులు,మహానుభావులు,వీరనారి సావిత్రీ భాయ్ పూలే సామాజిక ఉద్యమ స్ఫూర్తి ని ఆదర్శంగా తీసుకొని సమాజాన్ని చైతన్య పరచాల్సిన బాధ్యత యువ భారతీయుల భుజస్కంధాలపై ఉంది అని ఆశిస్తూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులని అన్నా రు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ బిజ్జారపు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రీ భాయ్ పూలే జయంతి ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయమని కొనియాడారు సావిత్రీ భాయ్ పూలే 194 వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి ఘన నివాళులు అర్పిస్తూ. ఇట్టి జయంతి కార్య క్రమంలో బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సం యుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్,రాజ్ కుమార్, నాగరాజు,భూమారెడ్డి,రాజ గణేష్,నరేందర్,నాగభూషణ్, మనోహర్, శ్రీనివాస్,జితేంద్ర చారి.బి సి సంఘం నాయ కులు పాల్గొన్నారు .

# పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలి

## - ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ..

**కరపత్రం గన్నవరం జనవరి 05**



గన్నేరువరం మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో జరిగిన గన్నేరువరం మండల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేరస్తున్నాం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పది లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఐదు వందలకె గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంటు, సన్న వడ్లకు బోనస్ చెల్లిస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒకేసారి 24 లక్షల రైతు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీదే అని ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని తెలిపారు .అంతేగకుండా రైతు కూలీలకు సంవత్సరానికి 12000, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పంపిణీ కూడా త్వరలో ప్రారంభించబోతున్నాం గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలు ప్రజలకూ వివరించాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ నాయకులదే అని అన్నారు గన్నేరువరం మండలంలో ఎమ్మెల్యే ఎన్నికల్లో మంచి మెజారిటీ ఇచ్చిన కార్యకర్తలకు నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పని చేసిన వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడానికి అందరూ సిద్దంగా ఉండాలన్నారు .మీరు అందరూ నా గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేశారు మీ గెలుపు కోసం మిమ్మల్ని నాయకులుగా తయారు చేసే బాధ్యత నాది అని అన్నారు.

# ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసిన సుజిత్ రావు

**కరపత్రం మెట్ పల్లి, జనవరి 5.**
జగిత్యాల లో జగిత్యాల స్పోర్ట్స్ క్లబ్ లో ధర్మపురిఎమ్మెల్యే,ప్రభుత్వ విఫ్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసిన టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు తెలిపారు. ఆయనతోపాటు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుజిత్ రావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో మాట్లాడినట్లు తెలిపారు. అలాగే మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన సందర్భంగా జీవన్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు సుజిత్ రావు తో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ జీవన్ రెడ్డికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.సుజిత్ రావు తో పాటు మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నా రెడ్డి,మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట గిరి,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,నియోజకవర్గ ఎన్ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షులు కుంటాల వికాస్,యండి జఫర్,బైండ్ల శ్రీకాంత్, ఫైసల్, యండి ఫిరోజ్,అశోక్,రంజిత్,అన్వర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బాదితునికి 10వేల ఆర్థిక సాయం అందజేత

**– కిడ్నీలు చెడిపోయి మంచానికే పరిమితమైన సమీర్**
**– మా కొడుకుకి ప్రాణభిక్ష పెట్టండి అంటూ వేడుకుంటున్న నిరుపేద తల్లిదండ్రులు**

**కరపత్రం ప్రతినిధి వేములవాడ జనవరి 5**
వేములవాడ పట్టణం, నిరుపేద కుటుంబానికి చెందిన నజుమా నజీర్ దంపతులు కూలీపని చేస్తూ వచ్చిన డబ్బులతో కుటుంబాన్ని పోషించు కుంటున్న క్రమంలో నిరుపేద కుటుంబానికి పెద్ద కష్టం వచ్చింది. వీరి కుమారుడు సమీర్ వేములవాడ పట్టణంలో తన బాల్యం నుంచి పేపర్, పాలు వేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉండేవాడు. ఇప్పుడు సమీరుకు లిరెండు కిడ్నీలు చెడిపోయి వైద్యం కోసం దాదాపు 12 లక్షల వరకు ఖర్చవుతుందని డాక్టర్లు చెప్పడంతో కన్న తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు అవుతున్నారు సమీర్ వైద్యానికి మానవత్వంతో మీ వంతు సాయం అందించ మని కోరడంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు



మరియూ ఇతర వాట్సాప్ గ్రూపులలో పోస్టు చేయగా దాతలు స్పందించి 9498 రూపాయలు అందించ డంతో ఆదివారం రోజున తండ్రి నజీరుకు10వేల రూపాయల చెక్కు అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. భాదితుని తండ్రి నజీర్ మాట్లాడుతూ ట్రస్టు ద్వారా దాతల నుండి విరాళంగా సేకరించి మా అబ్బాయి ఆరోగ్యం బాగుపడలని 10వేల రూపాయల సాయం అందించి నందులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ట్రస్టు సభ్యులు గొంగళ్ళ రవికుమార్ మాట్లాడుతూ దాతల సహకారంతో ట్రస్టు ద్వారా గత కరోనా కాలం నుండి అన్నార్తులకు, పేదలకు అన్నదాన, సేవా కార్యక్రమాలు నిర్వహించ డం జరుగుతుందని, ఆపత్తులో ఉన్నవారికి మనవంతు సహకారం అందిద్దాం అని వాట్సాఫ్ గ్రూపులలో కొరగానే దాతలు స్పందించి విరాళాలు అందించడం హర్షించదగ్గ విషయమని,దాతలు అందించిన ఆమొత్తం తీసుకెళ్లి భాదితునికి అందజేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, గొంగళ్ళ రవికుమార్, నాగుల చంద్రశేఖర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్, తోట రాజు, సగ్గు రాహుల్ సిన్నన్, వొడ్యాల సందీప్, అక్కనపల్లి పర్శరాం తదితరులు పాల్గొన్నారు.

## 11వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ స్టేట్ ఛాంపియన్షిప్ పోటీలు

### కాంస్య పథకం సాధించిన 8వ కాలనీ కి చెందిన రాధ

**కరపత్రం రామగిరి ప్రతినిధి, జనవరి 5.**
ఐదు కిలోమీటర్ల నడక పోటీలో కాంస్య పతకం పొందిన 8వ కాలనీకి చెందిన కాంటేవాడ రాధ హైదరాబాద్ లోని గచ్చిబౌలి జిఎంసి బాలయోగి స్టేడియంలో జరుగుచున్న 11వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ స్టేట్ ఛాంపియన్షిప్ పోటీలలో ఐదు కిలోమీటర్ల నడక పోటీ మహిళల విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలో పెద్దపల్లి జిల్లా తరపున పాల్గొన్న 8వ కాలనీకి చెందిన కాంటేవాడా రాధ (48) తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకం పొందింది. ఐదు సంవత్సరాల నుండి అథ్లెటిక్ గా





రాణిస్తున్న రాధా మాట్లాడుతూ తన భర్త సింగరేణి ఆర్జీ3 ఓసీ1 ఉద్యోగి కాంటివాడ బుగ్గాజి ప్రోత్సహంతో గత రెండు సంవత్సరాల నుండి రాష్ట్రస్థాయి నుండి జాతీయస్థాయి వరకు అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటున్నానని తనను ప్రోత్సహిస్తూ అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్.ప్రభు కుమార్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షకార్యదర్శులు గజెల్లి పురుషోత్తం, కల్లెం మహేందర్ రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కోరిన కోర్కెలు తీర్చే మొలంగూర్ మల్లంగ్ షావలి...

**– కుల మతాలకు అతీతంగ మొక్కుల చెల్లింపు...**
**– కాకతీయు, నైజాం నాటి నుండి నేటి వరకు కోటపై వెలుగుతున్న దీపం...**
**– మొక్కులు చెల్లించుకుంటున్న హిందు, ముస్లింలు..**
**– పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి....**
**– ఖిల్లా ను పర్యాటక కేంద్రంగా ప్రకటించాలి..**

**శంకరపట్నం: కరపత్రం జనవరి 5**
కోరిన కోర్కెలు తీర్చి కొంగు బంగారాన్ని ప్రసాదించే మల్లం షావలి దర్గా కుల మతాలకు అతీతంగా హిందూ ముస్లింలు దర్గాలో మొక్కులు చెల్లించుకుని ఖిల్లా పై జ్యోతిని వెలిగించడం నాటి కాకతీయుల కాలము నుండి నేటి వరకు కొనసాగుతూనే ఉంది. మొలంగూర్ ఖిల్లా, కరీంనగర్ జిల్లా కేంద్రానికి 25 కిలోమీటర్ల దూరం, వరంగల్, హనుమకొండ జిల్లా కేంద్రాలకు 35 కిలోమీటర్ల దూరంలో, కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో గల ఖిల్లా కు కాకతీయుల నాటి నుండి ఓ ప్రత్యేకత సంతరించుకుంది. నాడు కాకతీయుల, నైజాం పాలకుల కాలంలో రాజులు ఖిల్లా పై కోటలు నిర్మాణం చేసుకొని ఇక్కడి నుండి తెలంగాణ రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్ కు, కాకతీయ రాజులు వరంగల్ కోటకు, మొలంగూర్ జిల్లాను అనుసంధానంగా ఏర్పాటు చేసుకొని స్థావరాన్ని నెలకొల్పి, నాటి కాకతీయుల నైజాం కాలంలో మొలంగూర్ ఖిల్లా పైన విశాలమైన ప్రదేశం ఉండడంతో కోటలు నిర్మాణం చేసుకొని, ఇక్కడ నుండి పాలనను కూడా కొనసాగించినట్టు పూర్వీకులు చెప్పుచున్నారు. నాటి కాలం నుండి మొలంగూర్ గుట్ట కింద గల మల్లంగ్ షావలి దర్గా లో మల్లం షావలి సమాధికి, హిందూ ముస్లింలు అనే తేడా లేకుండా సోదర భావంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నాటి నుండి, తమిళనాడు, మహారాష్ట్ర చెందిన హిందూ, ముస్లింలు ప్రతి మొహరం పండుగకు నిర్వహించే మొహరం. ఉర్సు



జాతరకు
హిందూ, ముస్లింలు దర్గా ఉర్సును అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించి ఒకరోజు దర్గా దర్శనంలోకి హిందూ ముస్లింల మహిళలకు మాత్రమే దర్శనం కోసం దర్శలోనికి ప్రవేశం. ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం దర్గా విశేషం. ఖిల్లా పైన హిందువుల ఆరాధ్య దైవమైన ఆంజనేయ స్వామి అడుగులు, ఆంజనేయ స్వామి రూపాలను నాటి కాకతీయుల కాలంలోనే చెక్కడ విశేషం. కిల్లా పైన నాటి కాకతీయుల కాలంలో ఏర్పాటు చేసిన దీపం. నేటికీ హిందూ, ముస్లింలు తమ కోరిన కోర్కెలు తీర్చడంతో దర్గా లో మొక్కులు చెల్లించుకుని పైన ఏర్పాటుచేసిన తెలంగాణ భాషలోని రోళ్లలో, నూనెను పోసి దీపాన్ని వెలిగించడం నేటికీ భక్తులు వారి వారి మొక్కులను దీపం పెట్టి చెల్లించుకోవడం జరుగుతుంది. ఈ దీపం పెట్టే విధానాన్ని కాకతీయుల కాలము నుండి మొలంగూర్ గ్రామంలో గల మంగలి కులస్తులు నిర్వహించడం జరుగుతుంది. మంగలి కులస్తులు భక్తుల మొక్కుల మేరకు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు, పూజలు, నిర్వహించి, గుట్ట పైన గల హనుమాన్ విగ్రహానికి కూడా పూజలు చేసి, అనంతరం మగ్రిబ్ నమాజ్, అంటే చీకటి పడే సమయంలో ముస్లింల ప్రార్థన మందిరమైన మసదులో నమాజ్ అనంతరం. మొక్కులు చెల్లించుకునే భక్తులు, మంగలి కులస్తులు, గుట్ట పైన గల జ్యోతిని నూనె పోసి వెలిగించడం నేటికీ సాంప్రదాయంగా పాటించడం ప్రత్యేక విశేషం. కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ గా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత బాధ్యతలు స్వీకరించిన అప్పటి కరీంనగర్ పోలీస్ కమిషనర్, మొలంగూర్ ఖిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రెక్కింగ్, పైకి ఎక్కి పూర్తి పరిసరాలను పరిశీలించి, జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, అప్పటి కరీంనగర్ కమిషనర్, నేడు కలెక్టర్ శశాంక, సిపి కమలహాసన్ రెడ్డి, ఖిల్లా పరిసరాలకు మంత్రముగ్ధుడై, జిల్లా సందర్శకులకు ఖిల్లా పైకి వెళ్లడానికి హనుమాన్ పాదాల వద్ద ప్రమాదం పొంచి ఉందని గమనించి, తాజా మాజీ సర్పంచ్ మోరె అనూష శ్రీనివాస్, ఆధ్వర్యంలో భక్తులు, సందర్శకులు, ఖిల్లా పైకి సులువుగా వెళ్లేందుకు రక్షణ కవచాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. మొలంగూర్ ను ఖిల్లా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని, తాజా మాజీ సర్పంచ్ మోరె అనూష శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు, బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్, రాష్ట్ర కేంద్ర పర్యాటక శాఖ అధికారులకు పాలకులకు వినతి పత్రాలను సమర్పించారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి కరీంనగర్ ముద్దుబిడ్డ పొన్నం ప్రభాకర్ గౌడ్, మానకొండూర్ మండలం పచ్చునూరు ముద్దుబిడ్డ మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక చొరవ తీసుకొని, మొలంగూర్ ఖిల్లా పర్యాటక కేంద్రంగా ప్రకటించి నిధులు విడుదల చేసి అభివృద్ధి చేయాలని, గ్రామ మండల ప్రజలు కోరుచున్నారు.

## పలు వేడుకల్లో పాల్గొన్న మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

**కరపత్రం రామగిరి ప్రతినిధి, జనవరి 5.**
రామగిరి మండలం పన్నూర్ తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ ఆధ్వర్యంలో రామగిరి మండల కాంగ్రెస్ యూత్ నాయకుడు మట్ట రాజకుమార్ కుమార్ జన్మదిన వేడుకల్లో పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం లద్నాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్జి త్రీ ఓసిపి 2 పిట్ సెక్రెటరీ రామిండ్ల లత – మనోహర్ దంపతులకు 20 వ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియచేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు.





## కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎక్కటి రఘుపాల్ రెడ్డి నియామకం..

**– నియామక పత్రం అందజేసిన కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రణవ్ బాబు...**

**కరపత్రం ప్రతినిధి, వీణవంక, జనవరి 5.**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మండల అధ్యక్షుల నియామకాన్ని చేపట్టింది. నియామకంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే



కవ్వంపల్లి సత్యనారాయణ సారథ్యంలో రాష్ట్ర కమిటీ కోరిక మేరకు వీణవంక మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎక్కటి రఘుపాల్ రెడ్డిని నియమించగా,ఆదివారం హుజురాబాద్ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు,ఎక్కటి రఘుపాల్ రెడ్డికి ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం నూతన కాంగ్రెస్ అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మండల కాంగ్రెస్ అధ్యక్షుడికి నియమకానికి సహకరించిన పార్టీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో మా వంతు కృషిచేసి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.వీణవంక మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలుపుతూ.. శాలువా కప్పి, ఘనంగా సత్కరించారు.

## బి. ఉమ ఉద్యోగం నుండి విరమణ పొందారు. వీరి కి డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ శాఖ అభినందన

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జనవరి 5**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం లోని కోరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ గా పని చేస్తూ 31-12-2024 రోజున ఉద్యోగం నుండి విరమణ పొందారు. వీరి ఉద్యోగ విరమణ



సందర్భంగా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ విద్యా రంగాన్ని ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని , ఇది భవిష్యత్తు తరానికి తీవ్ర నష్టం కలుగుతుందని అన్నాడు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా విద్యా రంగానికి బడ్జెట్లో తక్కువ నిధులు కేటాయిస్తోందని ప్రభుత్వం కనీసం 20% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను మంజూరు చేసి పీఆర్సీ వెంటనే అమలు చేయాలని అన్నారు. రిటైర్మెంట్ ఐన వారికి ప్రభుత్వం నుండి వచ్చే బెన్ఫిట్స్ సంవత్సరాల తరబడి అందట్లేదని , రిటైర్మెంట్ తరువాత చాలా మందికి ఆర్థిక అవసరాలు , అనారోగ్య సమస్యలు ఉంటాయని , ఈ వయసులోనే ఆర్థిక స్వావలంబన అవసరమని కాబట్టి రిటైర్మెంట్ ఐనవారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ తొందరగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. రాజిరెడ్డి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న సప్లిమెంటరీ బిల్స్, మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్స్ వెంటనే విడుదల చేయాలని సర్వ శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎ. శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పి. ఈశ్వర్ రెడ్డి , రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె. నారాయణ రెడ్డి , రాష్ట్ర పూర్వ కార్యదర్శి కె. చంద్రమౌళి , జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి , జిల్లా ప్రధాన కార్యదర్శి టి. తిరుపతి జిల్లా పూర్వ అధ్యక్షులు ఎ. సంజీవరెడ్డి , జిల్లా కార్యదర్శి ఎ శ్రీనివాస్ జమ్మికుంట , ఇల్లందకుంట మండలాల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు జమ్మికుంట మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## గుండారం రిజర్వాయర్ ను మినీ ట్యాంక్ బండ్ గా మార్చండి.

**– మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం సమర్పించిన గుండారం ప్రజలు.**

**కరపత్రం రామగిరి ప్రతినిధి జనవరి 5.**
కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామ శివారులో గల రిజర్వాయర్ ను మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు తాజా మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని



ఆదివారం కమాన్ పూర్ వచ్చిన సందర్భంగా సమర్పించారు. ఈ రిజర్వాయర్ నాలుగు మండలాలకు కమాన్ పూర్ రామగిరి ముత్తారం మంథని మండలాలకు సాగునీరు అందించే వర ప్రధానిగా విరజిల్లుతుంది. ఎంతో ప్రాధాన్యత గల గుండారం రిజర్వాయర్ను మినీ ట్యాంక్ బండ్ గా మారిస్తే సింగరేణి ప్రాంతమైన సెంటినరీ కాలనీ కలవచర్ల గుండారం కమాన్ పూర్ జూలపల్లి పేరా పల్లి రొంపిగుంట తదితర గ్రామాల ప్రజలకు సేద తీర్చుకునేందుకు బాగుంటుందని గ్రామ ప్రజలు కోరుతున్నారు. దీన్ని ట్యాంక్ బండ్ గా మారిస్తే పర్యాటకులకు సైతం ఆకర్షణగా నిలుస్తుందని అలాగే ప్రక్కన గౌరిగుండం ఉండడంతో ఈ రెండు ప్రాంతాలకు ప్రజలు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని పేర్కొన్నారు. కాగా సింగరేణి సంస్థ ద్వారా ఈ నిధులు కేటాయించాలని లేక పర్యాటక శాఖ ద్వారా నైనా నిధులు కేటాయించాలని అవినీతిపత్రంలో కోరారు. కాగా గ్రామ మా జి సర్పంచ్ ఆకుల ఓదెలు తోపాటు తాజా మాజీ ఉపసర్పంచ్ రాచకొండ చంద్రమౌళి, మాజీ సర్పంచులు ఆడవాళ్ళ చంద్రయ్య ,పిడుగు నరసయ్య, గుండారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిడుగు శంకర్, ఆకుల రాజయ్య, వడ్లకొండ మల్లేష్ ,మతిన్ ఖాన్, ఎల్లయ్య కొమురయ్య, గాదేశంకరి, రాచకొండ శ్రీనివాస్, వి ఎస్ ఎస్ రాజేష్, తదితరులు సంతకాలు పెట్టి మంత్రి శ్రీధర్ బాబుకు గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల ఓదెల ద్వారా అందజేయడం జరిగింది.

## ఐఎన్టీయూసీ ఆర్జి 3 ఏరియా క్యాలెండర్ ను ఆవిష్కరించిన దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**కరపత్రం: రామగిరి ప్రతినిధి, జనవరి 5.**
సెంటినరీ కాలనీలో ఐఎన్టీయూసీ ఆర్జి 3 ఏరియా క్యాలెండర్ ను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు ఇండస్ట్రియల్



మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు 2025 సంవత్సరంలో అందరు కూడా ఆయురారోగ్యాలతోని ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ సంతోషంగా ఉండాలని, కొత్త బావులతోపాటు నూతన రిక్రూట్మెంట్ తో యువతకు ఉద్యోగాలు వచ్చే విధంగా, అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు మెరుగైన వేతన సవరణ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కార్యదర్శి ఎల్లంకి రామారావు, బ్రాంచ్ కార్యదర్శులు సత్రం సమ్మయ్య, నరేడ్ల శ్రీనివాసరావు, ఫిట్ కార్యదర్శులు రామీల మనోహర్, మందల కొమురయ్య, బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శులు పివి గౌడ్, సందెల కుమార్, ఫిట్ కార్యదర్శి సర్వన్, గిరవైన కొమురయ్య, వి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.